impact
www.impactmeasurement.co.in

Date : 10-Apr-2010 Edition : Hyderabad Page No.: 9 Page Name: n.a. Size: 235.81 sq. cm

Sector: FMCG Circulation: 309422 AVE: INR 38908.43 Frequency: Daily

Publication: Eenadu Title: Now Tatas drinks

ఈనాడు

# ఇక టాటాల పానీయాలు

## పెప్సీకోతో జట్టు ● సంయుక్త సంస్థ ఏర్పాటుకు ఒప్పందం



శుక్రవారం ముంబయిలో టాటా, పెప్సీకోలు అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా, పెప్సీకో ఏఎమ్ఈఏ విభాగం సీఈఓ సాద్ అబ్దుల్ లతీఫ్‌లతో టాటా టీ వైస్-ఛైర్మన్ ఆర్.కె.కృష్ణ కుమార్, పెప్సీకో భారత విభాగం ఛైర్మన్ సంజీవ్ చధా.

ముంబయి: జ్యూస్ వంటి ఆరోగ్యవర్ధక పానీయాల తయారు చేసే ఓ సంయుక్త సంస్థ ఏర్పాటుకు టాటా టీ, పెప్సీకోలు సన్నాహాలు చేస్తున్నాయి. ఇందుకు ఉద్దేశించిన ఓ ప్రాథమిక ఒప్పందంపై సంతకం చేసినట్లు రెండు సంస్థలు శుక్రవారమిక్కడ వెల్లడించాయి. దీంతో ముడిపడిన ఓ నాన్-బైండింగ్ అవగాహన ఒప్పందాన్ని కంపెనీ బోర్డు ఆమోదించినట్లు టాటా టీ పేర్కొంది. కొన్ని రకాల కార్పొరేట్, చట్టపరమైన అనుమతులు లభించాల్సి ఉన్నట్లు వివరించింది. ఈ ఏడాది ద్వితీయార్థం నాటికి ప్రతిపాదిత సంయుక్త సంస్థకు సంబంధించిన తుది ఒప్పందం ఖరారు కావచ్చని పెప్సీకో ఇండియా ఛైర్మన్ సంజీవ్ చధా చెప్పారు. భారత మార్కెట్లో అపారమైన వృద్ధి అవకాశాలున్నాయని, తమ కంపెనీలాగే టాటా కంపెనీలు పాటించే కార్పొరేట్ విలువలపై మార్కెట్లో మంచి విశ్వాసం ఉందన్నారు. అదే ఇరు సంస్థలు కుదుర్చుకున్న భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న సంయుక్త సంస్థకు టాటా టీ, పెప్సీకోలకు చెందిన ఏవైనా ఉత్పత్తులను బదిలీ చేస్తారా? లేక కొత్త వాటిని ఉత్పత్తి చేస్తారా? అని అడిగిన ఓ ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రెండు మార్గాలనూ అవలంబించే అవకాశాలున్నాయన్నారు. రానున్న రోజుల్లో పెప్సీకో మొత్తం అమ్మకాల్లో ఆరోగ్యవర్ధక పానీయాల విభాగం వాటా 50 శాతానికి పెరగొచ్చని ఇటీవల భారత పర్యటన సందర్భంగా ఆ సంస్థ చీఫ్ ఇంద్రానూయి అభిప్రాయపడ్డారు. భారతీయ ఆరోగ్యవర్ధక పానీయాల మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.500 కోట్లుగా ఉందని, అది ఏడాది చివరికి రెట్టింపు కావచ్చని మార్కెట్ అధ్యయన సంస్థలు అంచనా వేస్తున్నాయి.


© Eenadu www.eenadu.net